హైదరాబాద్ వార్త

గుడిసెల కూల్చివేత

పెద్దల అక్రమణలపై స్పందించని అధికారులు

గచ్చిబౌలిలో ఫుట్‌పాత్‌ను ఆక్రమించి వెలిసిన గుడిసెల కూల్చివేత

అడ్డుకునేందుకు యత్నించిన బిజెపి నాయకుల అరెస్టు

జిపిఆర్ఎ క్వార్టర్స్‌లో ఫుట్‌పాత్‌ను ఆక్రమించి నిర్మించుకున్న పేదల గుడిసెలను కూల్చివేసిన జీహెచ్ఎంసి అధికారులు పెద్దల ఆక్రమణల జోలికి వెళ్లలేదు. రహదారికి ఇరువైపులా ఫుట్‌పాత్‌ను ఆక్రమించి పలు భారీ వాణిజ్య సముదాయాల ముందు ఏర్పాటు చేసిన తాత్కాలిక నిర్మాణాలు, రేకుల షెడ్‌లను అధికారులు చూసిచూడనట్టు వదిలేశారు. వాటి పక్కనే ఉన్న పేదల గుడిసెలను ఫుట్‌పాత్ ఆక్రమణ పేరుతో కూల్చివేసిన అధికారులు బడాబాబుల ఆక్రమణలపై స్పందించకపోవడం విశేషం. పొట్టచేతపట్టుకొని నగరానికి వచ్చి దశాబ్దాలుగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదల మీద కోర్టు ఆదేశాల పేరుతో తమ ప్రతాపం చూపించిన అధికారులు పెద్దల ఆక్రమణల జోలికి వెళ్లకపోవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జిపిఆర్ఎ క్వార్టర్స్ రహదారిలో గుడిసెలను తొలగించిన అధికారులు

కూల్చివేతలను అడ్డుకునేందుకు యత్నించిన బిజెపి నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు, గుడిసెల పక్కనే ఫుట్‌పాత్‌ను ఆక్రమించి భారీ భవనాల ముందు వెలిసిన నిర్మాణాలు

గచ్చిబౌలి, జనవరి 24 ప్రభాతవార్త : రహదారికి ఇరువైపులా ఉన్న ఫుట్‌పాత్‌ను ఆక్రమించి గచ్చిబౌలిలో వెలిసిన గుడిసెలను జీహెచ్ఎంసీ అధికారులు మంగళవారం నేలమట్టం చేశారు. గచ్చిబౌలి జిపిఆర్ఎ క్వార్టర్స్ రహదారిలో గత రెండు దశాబ్దాలుగా ఫుల్‌పాత్‌ను ఆక్రమించి నిర్మించుకున్న గుడిసెలను కోర్టు ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి సర్కిల్ జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేశారు. పేదలకు ఎటువంటి న్యాయం చేయకుండా కూల్చివేతలు చేపట్టడంపై ఆందోళన వ్యక్తం చేసిన బిజెపి నాయకులు కూల్చివేతలను అడ్డుకునేందుకు ప్రయత్నించగా పోలీసులు అరెస్టు చేశారు. దశాబ్దాలుగా నివాసం ఉంటున్న తమకు తగిన పరిహారం అందించిన తరువాతే కూల్చివేయాలంటూ పేదలు ఆందోళన చేపట్టడంతో కొద్దిసేపు గచ్చిబౌలిలో ఉద్రిక్తత ఏర్పడింది. చివరికి భారీ పోలీసు బందోబస్తు మధ్య జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేతలను పూర్తి చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శేరిలింగంపల్లి మండల పరిధిలోని గచ్చిబౌలి ప్రధాన రహదారి నుంచి జిపిఆర్ఎ క్వార్టర్స్‌కు వెళ్లే దారిలో రహదారికి ఇరువైపులా ఫుట్‌పాత్‌ను ఆక్రమించి పలువురు పేదలు గుడిసెలు వేసుకొని నివా సం ఉంటున్నారు. గత రెండు దశాబ్దాలుగా ఇక్కడ గుడిసెల్లో నివాసం ఉంటున్న పేదలు స్థానికంగా కూలి పనులు చేసుకుంటూ, ఇళ్లలో పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. కాగా రోజురోజుకు ఈ రహదారిపై ట్రాఫిక్ రద్దీ పెరిగిపోవడం, పేదల గుడిసెల కార ణంగా రహదారి ఇరుకుగా మారడంతో పలువురు ఈ విష యమై పిర్యాదులు చేశారు. దీంతో పాటు త్రిపుల్ఐటి చౌరస్తా వద్ద ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు ప్రత్యామ్నాయంగా జిపిఆర్ఎ క్వార్టర్స్ రహదారి విస్తరణ కోసం జీహెచ్ఎంసి అధికారులు గతంలో ప్రతిపాదనలు సిద్దం చేశారు. మరోవైపు గుడిసెల విషయమై కోర్టులో వివాదం ఉండడంతో రహదారి విస్తరణ చేపట్టలేదు. కాగా గతకొన్ని రోజుల క్రితం గుడిసెల తొలగింపు చేపట్టి, రహదారిని విస్తరించాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలతో శేరిలింగంపల్లి జీహెచ్ఎంసీ అధికా రులు స్థానికంగా ఉన్న 100పైచీలుకు గుడిసెలకు నోటీసులు అం దించారు. వెంటనే ఖాళీ చేయాలని సూచించినా ఖాళీ చేయక పోవడంతో మంగళవారం కూల్చివేతలకు సిద్దమయ్యారు. భారీ పోలీసులు బందోబస్తు మధ్య మంగళవారం తెల్లవారు జామునే చేరుకున్న జీహెచ్ఎంసీ అధికారులు గుడిసెల్లో ఉన్న పేదల వస్తువులను రోడ్డ మీద పెట్టి, కూల్చివేతలు కొనసాగించారు. 7జెసిబిలతో, వందమంది సిబ్బందితో కూల్చివేతలు కొనసాగించారు. కాగా రెండు దశాబ్దాలుగా నివాసం ఉంటున్న తమకు పరిహారం అందించడంతో పాటు ప్రత్యామ్నాయ స్థలం సూచించాలంటూ పేదలు ఆందోళనకు దిగారు. పేదల ఆందోళనకు మద్దతుగా శేరిలింగంపల్లి బిజెపి నాయకులు రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో కూల్చివేతలను అడ్డుకునేందుకు యత్నించడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. చివరికి బిజెపి నాయకులను అరెస్టు చేసిన పోలీసులు కూల్చివేతలను కొనసాగించారు.

రాయదుర్గం-అమీర్‌పేట్ మార్గంలో..

మరోసారి మొరాయించిన మెట్రో

ఒకవైపు రైళ్ల రాకపోకలు

హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త : మెట్రో రైలులో తలెత్తిన సాంకేతిక సమస్యను అధికారులు పరిష్కరించారు. అమీర్‌పేట్-రాయదుర్గం మార్గంలో సాంకేతిక లోపం కారణంగా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో రాయదుర్గం-అమీర్‌పేట్ ఒకవైపు మార్గంలోనే రైళ్ల రాకపోకలు సాగించారు. ఒకే రూట్‌లో రాకపోకలు సాగించడంతో మెట్రో రైళ్లు ఆలస్యంగా నడిచాయి. సంబంధిత కారిడార్‌లో అధికారులు సరైన సమాచారం ఇవ్వకపోవడంతో ప్ర యాణికులు ఇబ్బంది పడ్డారు. అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో ప్రయా ణికుల రద్దీ భారీగా పెరిగింది. దాదాపు అరగంట తర్వాత సాంకేతిక సమస్యను పరిష్కరించడంతో అమీర్‌పేట్-రాయదుర్గం మార్గంలో రాకపోకలు యథావిధిగా కొనసాగాయి. కాగా, సోమవారం కూడా ఎల్బీనగర్-మియాపూర్ కారిడార్‌లోని ఎర్రమంజిల్‌లో మెట్రో రైలు సాంకేతిక లోపంతో నిలిచిపోయింది. దీంతో అందులోని ప్రయా ణికులను సిబ్బంది మరో రైలులో తరలించారు.మియాపూర్ నుంచి ఎల్బీనగర్ వెళ్లండగా రైలులో టెక్నికల్ సమస్య తలెత్తినట్లు అధికా రులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఆ మార్గంలో రైళ్లు ఆలస్యంగా నడిచాయి.

అగ్నిప్రమాదానికి జరిగిన ఆరంతస్తుల భవనాన్ని కూల్చేందుకు అధికారుల సన్నాహాలు

కంటోన్మెంట్, జనవరి 24 ప్రభాతవార్త: సనత్‌నగర్ నియోజకవర్గం సికింద్రాబాద్ రాంగోపాల్‌పేట్ డివిజన్ మినిస్టర్ రోడ్డులోని డెక్కన్‌మాల్‌లో జరిగిన అగ్నిప్ర మాద ఘటనలో ముగ్గురు చనిపోయినట్లు అధికారులు భావిస్తున్నారు. అందులో ఒకరి అస్థికలు కనుగొన్నట్లు పోలీసులు తెలిపారు. మృతినిగా భావిస్తున్న వారి కుటుంబ సభ్యుల రక్తనమూనాలను సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించినట్లు అధికారులు తెలిపారు. అగ్నిప్రమాదానికి గురైన భవనం ఎప్పుడు కూలుతుందో అర్థంకానీ పరిస్థితి నెలకొంది. కూల్చివేతల్లో ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో కూల్చివేతలు ఏ విధంగా చేపట్టాలని వివిధ కోణాల్లో ఆలోచిస్తున్నా రు. అగ్నిప్రమాదం జరిగినచోట ఎవరు వెళ్లకుండా బారీ కేట్లను అధికారులు ఏర్పాటు చేశారు. రోబో టెక్నాలోజీ మిషన్లతో కూల్చివేతలు జరిపేందుకు అధికా రులు ఆలోచిస్తున్నారు. అందుకు సంబంధించిన టెండర్లను పూర్తి చేసినట్లు సమా చారం. మరో రెండు రోజుల్లో అగ్ని ప్రమాదానికి గురైన భవనంను కూల్చి వేసేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది. ఆ భవనానికి అనుకొని ఉన్న బస్తీలు, కాలనీవాసులు ఎవరు ఇండ్లల్లోకి వెళ్లకుండా ప్రమాద సూచికలను ఏర్పా టు చేశారు. వ్యాపార, వాణిజ్య సముదాయాలు కూడా మూసివేశారు. మరో రెండు రోజుల్లో ప్రమాద భవనంను నెలమట్టం చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది.

సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థుల ఆందోళన

బిబిసి డాక్యుమెంటరీ ప్రదర్శనపై నెలకొన్న వివాదం

గచ్చిబౌలి, జనవరి 24 ప్రభాతవార్త : బిబిసి వివాదస్పద డాక్యుమెంటరీ సెంట్రల్ యూనివర్సిటీలో వివాదాన్ని రగిల్చింది. కేంద్ర ప్రభుత్వం బ్యాన్ చేసిన డాక్యు మెంటరీని పలువురు విద్యార్థులు సెంట్రల్ యూనివర్సిటీలో ప్రదర్శించారనే ఆరోపణలతో వర్సిటీలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. డాక్యుమెంటరీ ప్రదర్శనకు వ్యతిరేఖంగా పలు విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగడంతో హెచ్‌సియులో వివాదం నెలకొంది. కాగా ఈ విషయమై వర్సిటీ నుంచి ఎటువంటి పిర్యాదు రాలేదని పోలీసులు తేల్చిచెప్పారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... గోద్రా అల్లర్లు, రామమందిర నిర్మాణ ఘర్షణలపై బిబిసి రూపొందించిన ఓ డాక్యుమెంటరీ వివాదస్పదంగా మారిన విషయం తెలిసిందే. మెదీ క్వశ్చన్ పేరిట రూపొందించిన ఈ డాక్యుమెంటరీతో దేశంలో మరోసారి మతవిద్వేశాలు చెలరేగే ప్రమాదం ఉందంటూ కేంద్ర ప్రభుత్వం ఈ డాక్యుమెంటరీని నిషేదించింది. కాగా దేశ వ్యాప్తంగా వివాదస్పదంగా మారిన ఈ డాక్యుమెంటరీని గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పలు వురు విద్యార్థులు స్క్రీనింగ్ ఏర్పాటు చేసి ప్రదర్శించడం వివాదానికి కారణమైంది. వర్సిటీలోని స్టూడెంట్ ఇస్లామిక్ అర్గనైజేషన్(ఎస్ఐఎ), ముస్లీం స్టూడెంట్ ఫెడరేషన్(ఎంఎస్ఎఫ్)లు క్యాంపస్‌లోని నార్త్ షాపింగ్ క్లాంపెక్స్‌లో శనివారం స్క్రీనింగ్ ఏర్పాటు చేసి ప్రదర్శించారనే ఆరోపణలు వ్యక్తం అయ్యాయి. దాదాపు 50మంది విద్యార్థులు కలిసి స్క్రీనింగ్ ఏర్పాటు చేసి ఈ డాక్యుమెంటరీని ప్రదర్శించారనే వార్తలు రావడంతో ఎబివిపితో పాటు పలు విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. దేశంలో మత విద్వేశాలు రెచ్చగొట్టే విధంగా విదేశీ శక్తులు కుట్రపన్ని రూపొందించిన డాక్యుమెంటరీని కేంద్ర ప్రభు త్వం నిషేదించిందని, ప్రభుత్వం నిషేదించిన డాక్యుమెంటరీని వర్సిటీ అనుమతి లేకుండా క్యాంపస్ ఆవరణలో స్క్రీనింగ్ ఏర్పాటు చేసి ప్రదర్శించడంపై పలువురు విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు విద్యార్థులు మంగళవారం వర్సిటీ ప్రధాన ద్వారం వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. దీనిపై వర్సిటీ యాజమాన్యం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కాగా ఈ ఘటనపై తమకు వర్సిటీ నుంచి ఎటువంటి పిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మెగా వైద్య శిబిరం

చార్మినార్, జనవరి 24 ప్రభాతవార్త: ప్రొఫెసర్ జయశంకర్ తెలం గాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది.రాజేంద్రనగర్‌లోని వర్శిటి ఆరోగ్య కేంద్రంలో ఎంఎన్‌జె క్యాన్సర్ ఆసుపత్రి,రోటరీ ఇంట ర్నేషనల్ సహకారంతో వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటలు వరకు కొనసాగిన వైద్య శిబిరంలో దాదాపు 75 మంది విద్యార్థులు,బోధనేతర సిబ్బందికి వైద్య పరీ క్షలు జరిపారు. ఈ కార్యక్రమంలో వర్శిటి పరిశోధన సంచాలకులు డాక్టర్ జగదీశ్వర్, స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ జెల్లా సత్యనా రాయణ,రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ నరేంద్రరెడ్డి,ఇంఛార్జి మెడికల్ అధికారి డాక్టర్.టి.లావణ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

రాష్ట్రంలోని మున్సిపల్ కోఆప్షన్ సభ్యులకు ప్రొటోకాల్ కల్పించాలి

సమావేశంలో ప్రసంగిస్తున్న మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల రాష్ట్ర ఫోరం అధ్యక్షుడు కొండూరు సత్యనారాయణ

చిక్కడపల్లి, జనవరి 24 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం లోని మున్సిపల్ కోఆప్షన్ సభ్యులకు నూతన మున్సిపల్ చట్టం-2019 ప్రకారం సభ్యులందరికి ప్రొటోకాల్ కల్పించాలని సిఎం కెసిఆర్‌కు మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల రాష్ట్ర ఫోరం విజ్ఞప్తిచేసింది. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు తీర్మాణాలను ఆమోదించారు. కొండూరు సత్యనారాయణ, స్వచ్ఛభారత్ మిషన్ జాతీయ నిపుణులు, రిటైర్డ్ మున్సిపల్ పరిపాలనశాఖ సంయుక్త సంచాలకులు ఖాదర్ సాహెబ్‌తో కలిసి మాట్లాడారు. రాష్ట్రంలోని కార్పొరేషన్‌ల లో, మున్సిపాలిటీలలో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులుగా కోఆప్షన్ సభ్యులకు సిఎం వద్ద పెండింగ్‌లో ఉన్న ప్రొటోకాల్ ఫైల్‌ను క్లియర్ చేయించాలని తీర్మానిం చింది. కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.దత్తాత్రేయ శాస్రినత, సహాయ కార్యదర్శి ఎండి.సలీమ్, రాష్ట్ర కోశాధికారి రంగాబ్రహ్మన్న గౌడ్, లీగల్ అడ్వైజర్ మహ్మద్ అర్షద్ ఆలీ, రాష్ట్ర కమిటీ సభ్యు లు శోభారెడ్డి, అంజమ్మ, ఎల్లయ్య, గొల్లపల్లి బాలయ్య పాల్గొన్నారు.

ఒకే రోజు నాలుగు ఏటీఎంలలో చోరీకి యత్నించిన దొంగలు అరెస్టు

చోరీ యత్నానికి సంబంధించి వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ ఆకుల శ్రీనివాస్, ఇన్స్‌పెక్టర్ రమేష్ నాయక్

తార్నాక, జనవరి 24 ప్రభాతవార్త: రాచకొండ, నగర పోలీస్ కమిష నరేట్ల పరిధిలల్లో గంటల వ్యవదిలోనే నాలుగు ఏటీఎం లల్లో చోరికి యత్నించిన ముగ్గురి దొంగలను ఉస్మా నియా యూనివర్సిటీ పోలీ సులు అరెస్టు చేశారు. ఈ చోరి యత్నానికి సంభం దించి కాచిగూడ డివిజన్ ఏసీపీ ఆకుల శ్రీనివాస్, ఒ.యూ ఇన్స్‌పెక్టర్ ఎల్. రమేష్ నాయక్ మంగళవారం ఒయూ పిఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. హబ్సీగూడ చౌరస్తాలో సోమవారం ఒ.యూ పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తుండగా ఆక్టివాపై వచ్చిన ముగ్గురు వ్యక్తులను ఆనుమానంతో పోలీసులు ఆపి స్టేషన్‌కు తరలించారు. ఉప్పల్‌కు చెందిన రాపిడో నడిపే ముక్కపాటి మనోహర్,అలియాస్ మను(22) ఉప్పల్ చిలుకానగర్‌కు చెందిన డిగ్రీ విద్యార్థి తాడూరు దీపక్ ఎలియాస్ టైగర్ నాని(18) మరో వైనర్‌తో కలిసి టీంను ఏర్పాటు చేసుకున్నాడు. ముగ్గురు ఏటీఎంలల్లో చోరి చేయాలని పథకం వేశారు. ఈ నెల 13న ఆర్ధరాత్రి దాటిన తరువాత హబ్సీగూడ స్ట్రీట్ నెం.8లో ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ ఏటీఎంలో చోరికి యత్నం చేశారు. ఏటీఎం మిషన్ నుంచి డబ్బులు రాలేదు. పక్కనే ఉన్న మరో ఏటీఎంలో కూడా చోరికి యత్నించారు. అదేవిదంగా ఉప్పల్ పీఎస్ పరిధిలో మరో ఏటీఎంలో చోరికి యత్నించారు. అక్కడ కూడా మని రాకపోవడంతో నాచారం పిఎస్ పరిధిలో, చిలుకలగూడ పిఎస్ పరిధిలోకూడ మరో ఏటీఎంలల్లో చోరికి యత్నించారు. కాగా రెండు ఏటీఎంలల్లో అల్లారం భారీ శబ్దం రావడం తో వారు అక్కడి నుంచి పారిపోయారు. ఈ కేసును సవాలుగా తీసుకున్న పోలీసులు రాత్రి సమయాల్లో నిఘా పెంచారు. హబ్సీగూడ చౌరస్తాలో వాహనాల తనిఖీల్లో ముగ్గురు ఆక్టీవాపై వెళ్లుతుండగా హబ్సీగూడ వద్ద పోలీసులకు చిక్కారు. వీరి నుంచి ఒక బైకు,5 సెల్‌ఫోన్లు, చోరి చేసేందుకు ఉపయోగించిన పాన, గ్రూడ్రైవర్‌ను స్వాదీనం చేసుకున్నారు. మనోహర్, దిలీప్‌లను పోలీసులు రిమాండ్‌కు తరలించగా మైనర్ బాలుడు జువెనల్ హోంకు తరలించారు. ఈ విలేకరుల సమావేవంలో డి.ఐ పి. ఆంజనేయులు, ఎస్సైలు లక్ష్మినారాయణ, జి. భిక్షంతో పాటు క్రైం టీం పాల్గొన్నారు.

కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధం కేంద్ర లేబర్‌కోడ్‌లు

ఏఐటియుసీ రాష్ట్రాధ్యక్షుడు మొహమ్మద్ యూసఫ్

సభలో ప్రసంగిస్తున్న యూసఫ్, సత్యనారాయణరెడ్డి, భీంరావు

హైదరాబాద్ (నాంపల్లి), జనవరి 24 ప్రభాతవార్త : కార్మిక చట్టాలు 29లను ఏకీకృతం చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్‌కోడ్‌ల్లోని అనేక నిబంధనలు కార్మికుల ప్ర యో జ నా ల కు విఘాతం కలిగిస్తూ విరుద్ధంగా ఉన్నాయని ఏఐటియుసీ తెలంగాణ రాష్ట్రాధ్యక్షుడు మొహమ్మద్ యూసఫ్ ఆరోపించారు. కష్టపడే వ్యక్తుల జీవితాలను, హక్కులను కాలరాస్తూ దోచుకోవడానికే ఈ లేబర్‌కోడ్‌లను మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఆయన మండిపడ్డారు. తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ 4వ రాష్ట్ర మహాసభలు హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని ఏఐటియుసి సత్యనారాయణ భవన్‌లో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ మహా సభలకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి వివిధ ప్రభుత్వ ఆస్పత్రులకు చెందిన 200మందికిపైగా ప్రతినిధులు హాజరవ్వగా ముందుగా తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభ సభకు అధ్యక్షత వహించగా సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీంరావు పాటిల్ నివేదికను సమర్పించారు. మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన యూసఫ్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫిక్స్‌డ్‌టర్మ్ ఎంప్లాయిమెంట్ వల్ల ప్రభుత్వ ప్రైవేట్‌రంగాలలో క్రమమైన ఉపాధికరువైందని, ఇది అత్యంత అభ్యంతకరమని, శ్రామికశక్తిని దోచుకోవడమే నని ధ్వజమెత్తారు. ఈ మహాసభల్లో ఏపి మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు బాలయ్య, తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంసిఎస్. రాజు, ఎం.యాదయ్య, పి.నరసయ్య, పి.వెంకట్‌రావు, ఉపప్రధాన కార్యదర్శులు వి.వేణుకుమార్, శ్రీనివాసాచారి, కార్యదర్శులు శ్రీనివాస్, పి.ఇందిరాశ్రీలక్ష్మి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జీఎం అరుణ్‌కుమార్ జైన్

ప్రయాణికులతో మాట్లాడుతున్న జీఎం అరున్‌కుమార్ జైన్

మెట్టుగూడ, జనవరి 24 ప్రభాతవార్త: వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను మంగళవారం దక్షిణ మధ్యరైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్, డీఆర్ఎం ఏకె గుప్తా ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా వారు విజయవాడ నుంచి సికింద్రాబాద్ వరకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించి పాసింజర్లతో మాట్లాడారు. స్వదేశీ సెమీ హైస్పీడ్ రైలు, వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికులతో మాట్లాడి వారి నుంచి అనుభవాలను తెలుసుకున్నారు. రైల్లో అందిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. రైల్లో ప్రీమియం ఫీచర్లతో తమకు అత్యుత్తమ ప్రయాణ అనుభవాన్ని అందించడానికి రైల్వేలు చేస్తున్న ప్రయత్నాల ను వారు అభినందించారు. జీఎం రైల్లోని ఆన్ బోర్డు సిబ్బందితో మాట్లాడారు. రైల్లో అందిస్తున్న భద్రతా సౌక ర్యాలు, క్యాటరింగ్ ఏర్పాట్లు, ప్రయాణికులకు అందించే ఆహారం నాణ్యతను వారు కిచెన్‌లో తనిఖీ చేశారు. అదేవిదంగా ఖమ్మం..వరంగల్ స్టేషన్ల మధ్య కూడ జీఎం తనిఖీ చేశారు. సెమీ హైస్పీడ్ రైళ్లలో లోకో ఫైలట్లు, ఇతర సిబ్బంది అనుసరిస్తున్న భద్రతా విధానాలను కూడా వారు పరిశీలించారు.

డబ్బుకొట్టు.. సర్టిఫికెట్ పట్టు

నగరంలో యథేచ్ఛగా నకిలీ సర్టిఫికెట్ దందా

చదవకపోయినా చేతుల్లోకి పది,ఇంటర్, డిగ్రీ, బటెక్ పట్టాలు

గతేడాది నుంచి వరుసగా పట్టుబడుతున్న ముఠాలు

పూర్తిగా కట్టడి చేయలేకపోతున్న పోలీసులు

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: ఉద్యోగాలు లేక యువత, ఉద్యోగం ఉన్నా పై అధికారులతను తప్పుదోవ పట్టించేందుకు ఉద్యోగులు నకిలీ సర్టిఫికేట్లవైపు పరుగులు పెడుతుంటంతో నగరంలో నకిలీ సర్టిఫికేట్ల దందా మూడు పువ్వులు, ఆరుకాయలుగా వర్థిల్లుతుంది. తయారీ దారులపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నా ఎప్పటికపుడు ఈవ్యవహారం కొత్తపుంతలు తొక్కుతుంది. అమాయక యువతీయువకులకు మాయమాటలు చెప్పి నకిలీ సర్టిఫికేట్లను వారికి తయారీదారులు అంటగట్టుతున్నారు. వేల రూపాయలు సలువువుగా దొరకుతుండటంతో జైలుకు వెళ్ళి శిక్షలు అనుభ వించినవ్వటికీ వారిలో మార్పు రావడం లేదు. బయటకు వచ్చిన అనం తరం తిరిగి తమ దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. పదవతరగతి నుంచి మొదలు ఏ సర్టిఫికేట్ కావాలన్నా క్షణాల్లో తయారు చేసి అందిస్తు న్నారు. ఒరిజినల్ సర్టిఫికేట్‌ను తలదన్నేలా తయారు చేసి ఇవ్వడంతో ఇది తెలియక కొనుగోలు చేసిన వారు అవి నకిలీవని తెలిసిన తేలుకుట్టిన దొంగ ల్లా మున్నుకుండిపోతున్నారు. పోలీసుల దాకా వ్యవహారం వెళ్తే ఇబ్బందులు ఎదురౌతాయని ఫిర్యాదులు చేసేందుకు కూడా ముందు రాకపోవడంతో డూప్లికేట్‌గాళ్లకు కలిసి వస్తుంది. నకిలీ సర్టిఫికేట్‌తో జీవితంలో ఎదురయ్యే ఇబ్బందులు అంతగా తెలియని యువత యువత తప్పుదు మార్గం ఎంచు కుంటుండగా అన్నీ తెలిసిన ఉద్యోగులు కూడా నకిలీల వెంట పడుతుండటం గమనార్హం.

చైతన్యపురిలో ఫేక్ సర్టిఫికేట్ ముఠా గుట్టురట్టు.. రాచకొండ కమిషనరేట్ పరిధి లో మరోసారి నకిలీ సర్టిఫికేట్ ముఠాన పట్టుబడింది. చైతన్యపురి పోలీసుల తో కలిసి ఎల్బీనగర్ ఎస్ఓటి టీం ఏడుగురు సభ్యులు ముఠాను మంగళవారం అరెస్ట్ చేసింది. అరెస్టైన వారిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. డిగ్రీ నుంచి వీరి నుంచి 86 సర్టిఫికేట్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే కొద్దిరోజుల క్రితం ఇదే ఏరియాలో యుఎస్,యుకే వెళ్లే గ్రాడ్యూ యేషన్ సర్టిఫికేట్స్ లేనివారికి ఫేక్‌సర్టిఫికేట్‌లను అందిస్తున్న ముఠాను ఎల్బీనగర్ ఎస్ఓటి పోలీసులు అరెస్ట్ చేశారు. దేశంలో పలు యూనివర్సి టీలకు చెందిన ఫేక్ ఎడ్యూకేషన్ సర్టిఫికేట్లను తయారు చేస్తున్న ముగ్గురు నిందుతుల్ని అరెస్ట్ చేశారు. వీరి నుంచి ఉస్మానియా యూనివర్సిటీ, జెఎన్టీ యూ, ఎన్జీరంగా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ, గీతం యూనివర్సిటీ, గుల్బార్గా ఇలా 12 యూనివర్సిటీలకు చెందిన సర్టిఫికేట్లను పోలీసులు స్వాదీనం చేసుకున్నారు.

ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు.. హైదరాబాద్‌లో పోలీసులు నకిలీ సర్టిఫికేట్ల తయారీ ముఠాను గుట్టురట్టు చేశారు. మలక్‌పేట్, ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో అంతరాష్ట్ర నకిలీ సర్టిఫికేట్ ముఠాను పట్టుకు న్నారు. ఈమేరకు ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో నకిలీ సర్టిఫికేట్ల ముఠా ను నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. నకిలీ ఎడ్యూకేషన్ కన్సల్టెన్సీ నిర్వహిస్తున్న 10మంది అంతరాష్ట్ర నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి భారీగా ఇతర రాష్టాల విశ్వవిద్యాలయ సర్టిఫికేట్లను స్వాదీనం చేసుకున్నారు. పరీక్షల్లో ఫెలయిన విద్యార్థులను టార్గెట్‌గా చేసుకుని వారికి నకిలీ డిగ్రీ సర్టిఫికేట్లు అమ్ముతున్నారు. బిటెక్ సర్టిఫికేట్ కావలాంటే 3లక్షలు, బిఎస్సీ సర్టిఫికేట్ కావాలంటే రూ.1.7 లక్షలు, బీకాం సరిఫికేట్ కావాలంటే రూ.150లక్షలు వసూలు చేస్తున్నట్లు విచారణ అనంతరం వెల్లడించారు. అలాగే ఇటీవల మరోఘటనలో నకిలీ సర్టిపికేట్స్ తయారు చేస్తున్న ముఠాను హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. బషీర్‌బాగ్ కేంద్రంగా ఇంటర్, డిగ్రీ, బిటెక్ సర్టిఫికేట్స్ తయారు చేస్తున్నారన్న సమాచారం అందడంతో పోలీసులు దాడులు చేపట్టి నిందితులను పట్టుకున్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేసిన పాతబస్తీకి చెందిన సయ్యద్ నవీద్, సయ్యద్ ఒవైసిలు నకిలీ సర్టిఫికేట్లు తయారు చేసి రూ 5వేలనుంచి 50వేల వరకు విక్రయించినట్లు పోలీసుల విచారణలో తేలింది. నిందితుల నుంచి 200లకు పైగా నకిలీ సర్ట

ఖైరతాబాద్ జోనల్‌లో 1529 మందికి కంటిఅద్దాల పంపిణీ : కమిషనర్ రవికిరణ్

ఖైరతాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: ప్రజలు అన్ని విధాలుగా ఆరోగ్యవంతంగా ఉండాలనేది తమ దృక్పథమని ఖైరతాబాద్ తమ జోనల్ పరిధిలో 1529 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశామని, జోనల్ కమిషనర్ ఎన్.రవికిరణ్ పేర్కొన్నారు. 'కంటి వెలుగు' కేంద్రాలలో ఇప్పటికే తమం డిఎంసిలు అర్హులైన వారందరికి కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. కమ్యూనిటీ హాలులో కంటివెలుగు కార్యక్రమాలుండే విధంగా తమ బృందం వారు అన్ని జాగ్రత్తలు తీసుకుని వైద్యులను, సిబ్బందిని కేంద్రాలకు రప్పించడంలో సమాయత్తమవుతున్నారని సూచించారు. రాబోయే రోజుల్లో మరింత ఉధృతంగా కంటివెలుగు కార్యక్రమాలు ఉంటాయని వచ్చిన వారందరికి వైద్యులు పరీక్షలతో పాటు కంటి అద్దాలను అందిస్తున్నారని రవికిరణ్ అన్నారు.

సైఫాబాద్ పిఎస్ సెక్టార్లు

ఖైరతాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: సెంట్రల్ జోన్ పరిధిలో కీలకమైనటువంటి సైఫాబాద్ పోలీస్టేషన్ ప్రాంతాలలో సెక్టార్‌ల వారీగా ఎస్‌ఐలను నియమించారు. సైఫాబాద్ ఎస్.హెచ్.ఓ.కె.సత్తయ్య ఆధ్వర్యంలో క్రైం. డి.ఐ.ఎం. సీతారాములు నేతృత్వంలో కిందిస్థాయి అధికారులు, సిబ్బంది పనిచేయనున్నారు. యం.సురేష్‌రెడ్డి ఎస్.ఐ 9154542157, నవీన్ ఎస్.ఐ 8125486094, వై.సూరజ్ ఎస్.ఐ 9966778390, తరుణ్ కుమార్ ఎస్.ఐ 8500340414, పి.సునిత ఎస్.ఐ 9618660029, మాధవి ఎస్.ఐ8367329425, పి.నిరంజన్ ఎస్.ఐ 9441309339, జె.సతీష్ (అడ్మిన్ ఎస్.ఐ) 900080798 లను ఏర్పాటు చేశారు. వీరికి తమ పరిధి ప్రాంతాలలోని ప్రాంతాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తదితర వంటివి ఉన్నాయి.

కొత్త రూట్‌లో 8 బస్సులు : ఆర్.ఎం.వెంకన్న

కంటోన్మెంట్,జనవరి 24 ప్రభాతవార్త: ప్రయాణికుల సౌకర్యార్థం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి మంచిరేవులకు రూట్ నెం 47 వై.ఎం రూట్‌లో వెళ్లేందుకు 8 బస్ సర్వీస్‌లను ఏర్పాటు చేసినట్లు సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ సి.హెచ్.వెంకన్న తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాణిగంజ్ డిపోకు చెందిన 8 బస్సులను సికింద్రాబాద్ నుంచి ప్యారడైజ్, అమీర్‌పేట్, యూషుఫ్‌గూడ, జూబ్లీ హిల్స్, ఫిలీమ్ నగర్, మణికొండ, నార్సింగ్ మీద్‌గా మంచిరేవులకు 8 బస్ సర్వీస్‌లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ బస్సులు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు సిబ్బంది పనిచేయాలి

డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

పారిశుద్య కార్మికులకు చెత్తతరలింపు డబ్బాలను అందజేసిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, జనవరి 24 ప్రభాతవార్త: రాంకీ సంస్థ ద్వార ఏర్పాటు చేసిన చెత్త తరలింపు డబ్బాల(వీల్ బిన్స్)ను నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి జీహెచ్ఎంసీ పారుశుద్య కార్మికులకు తార్నాకలోని క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేసిన చెత్తడబ్బాలతో పారుంశుద్య కార్మికులకు శ్రమ తగ్గుతుందన్నారు. చెత్తర హిత నగరంగా తీర్చిదిద్దేందుకు సిబ్బంది పనిచేయా లని సూచించారు. చెత్తను ప్రజలు ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ ఎంసీ, కాంకీ సంస్థ అధికారులు, ఎస్ఎఫ్ఏ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వీరాజంనేయ భవానీ శంకర అయ్యప్ప సాయిబాబా దేవస్థానం ఆలయ హుండీ లెక్కింపు

జిటియస్ కాలనీ శ్రీవీరాంజనేయ భవానీ శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానం హుండీలు లెక్కింపు చేస్తున్న ఆలయ సిబ్బంది

యూసుఫ్‌గూడ, జనవరి 24, ప్రభాతవార్త : జిటియస్ కాలనీ శ్రీవీరాజంనేయ భవానీ శంకర అయ్యప్ప సాయిబాబా దేవస్థానం ఆలయ హుండీ లెక్కింపు మంగళవారం జరిగింది. సుమారు నాలుగు నెలలకు గాను రూ.4,57,795 ఆదాయం వచ్చినట్లు దేవదాయ ధర్మధాయ శాఖ ట్రస్ట్ బోర్డు చైర్మన్ చిన్నరమేష్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ ఇన్స్‌పెక్టర్ కె మోహన్‌రెడ్డి, కార్యనిర్వాహన అధికారి జె జయరామయ్య పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

సమావేశంలో పాల్గొన్న సర్కిల్-9 డిఎంసి సూర్యకుమార్,కార్పొరేటర్ సోహెల్ ఖాద్రి,చార్మినార్ బిఆర్ఎస్ ఇంచార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ తదితరులు

చార్మినార్, జనవరి 24 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించు కోవాలని సర్కిల్-9 డిఎంసి సూర్యకుమార్ అన్నారు.మొగల్‌పురలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఎంఐఎం,బిఆర్ఎస్‌తో పాటు పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతో ఓటర్ లిస్ట్‌పై సమావేశం జరిగింది. చార్మినార్ నియోజకవర్గంలో ఓటర్ గుర్తింపు కార్డుల నమోదు, డబుల్ ఓటర్ గుర్తింపు కార్డులతో పాటు పోలింగ్ కేంద్రాలపై సమాశంలో రాజకీయ పార్టీల నాయకులు తమ అభిప్రాయలను వ్యక్తం చేశారు.చార్మినార్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ మాట్లాడుతూ వచ్చే సమావేశంలో నియోజకవర్గం పోలింగ్ కేంద్రాల వివరాలను పూర్తిగా తెలియ జేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఐఎం నాయకులు ముస్తాఖ్, ఫత్తర్‌గట్టి డివిజన్ కార్పొరేటర్ సోహెల్ ఖాద్రితో పాటు పలువురు పాల్గొన్నారు.

చోరీలకి పాల్పడుతున్న ముఠా అరెస్టు.. రూ. 32 లక్షల సొత్తు స్వాధీనం

స్వాధీనం చేసుకున్న సొత్తును పరిశీలిస్తున్న సిపి చౌహాన్

మన్సూరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: రాత్రిపూట ఇళ్లల్లో దొంగతనాలు చేస్తున్న ఓ ముఠాను భువనగిరి సిసిఎస్, మోత్కుర్ పోలీసులు సంయుక్తంగా అరెస్టుచేసి వారివద్దనుండి సుమారు రూ. 32 లక్షల 83 వేల విలువచేసే సొత్తును స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టుచేశారు. రాచకొండ కమీషనర్ డిఎస్ చౌహాన్ ఎల్‌బినగర్ సిపి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడించారు. యాద్రాద్రి భువనగిరి జిల్లా పలిగొండకు చెందిన బొడిగె అశోక్ (36) గతంలో ఇళ్లలో దొంగతనాలు చేస్తూ పలుమార్లు పోలీసులకు చిక్కి జైలు జీవితం గడిపి బయటకు వచ్చిన తర్వాత సైతం నల్గొండ జిల్లా పెద్దకాపర్తి కి చెందిన గుండెబోయిన చంద్రం, నూతి సతీష్, భైరవోని స్వామి, బాదె బాలకృష్ణ, గందసిరి ఉపేంద్రలతో కలిసి ఓ ముఠా గా తయారై రాత్రిపూట తాళాలు వేసిన ఇళ్లను గమనించి దొంగతనాలకు పాల్పడుతున్నారు.ఈ క్రమంలో భువనగిరి సిసిఎస్ పోలీసులతో పాటు మోత్కూర్ పోలీసులు అశోక్‌గౌడ్ ఇంటివద్ద కొన్ని రోజుల నుండి నిఘా ఉంచి అదుపులోకి తీసుకుని విచారించగా, ఈ గ్యాంగ్ సభ్యుల వివరాలను వెల్లడించగా పెద్దకాపర్తిలో ఉంటున్న చంద్రంతో పాటు సతీష్, స్వామి, బాలకృష్ణ, ఉపేందర్‌లను అదుపులోకి తీసుకుని విచారించగా రాచకొండ కమీషనరేట్ పరిధిలో మోత్కుర్, అడ్డగూడూరు, ఆత్మకూర్, వలిగొండ, రామన్నపేట, యాదగిరిగుట్ట. రాజపేట పోలీస్‌స్టేషన్‌లతో పాటు నకిరేకల్, తొర్రూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మొత్తం 34 కేసులు వీరిపై నమోదు అయ్యాయి. నిందితులను అందరిని అరెస్టుచేసి వారిని రిమాండ్‌కు తరలించారు.అదేవిదంగా వారి వద్ద నుండి రూ. 32లక్షల 83 వేల విలువ చేసే 50 తులాల బంగారు ఆభరణాలు, 2.5 కేజీల వెండి వస్తువులు, 2 బైక్‌లతో పాటు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితులగా త్వరితంగా పట్టుకున్న పోలీసులను సిపి అభినందించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి డిసిపి నారాయణరెడ్డి, డిసిపి క్రైమ్స్ శ్రీబాల, అడిషనల్ డిసిపి లక్ష్మీ, చౌటుప్పల్ ఏసిపి ఉదయ్‌రెడ్డి, సిసిఎస్ భువనగిరి ఇన్‌స్పెక్టర్లు సైదయ్య, దేవేందర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అంధత్వ రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

కంటి వెలుగు శిబిరంలో మంత్రి తలసాని, ఎమ్మెల్సీ ప్రభాకర్‌రావు

మెహిదీపట్నం, జనవరి 24, ప్రభాతవార్త : అంధత్వ రహిత సమాజమే లక్ష్యంగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం నాంపల్లి నియోజకవర్గ పరిధిలోని విజయనగర్ కాలనీలోని ఫుడ్‌బాల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఎమ్మెల్సీ ప్రభాకర్ రావుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ..కంటి చూపు సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ప్రజలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. ఇటువంటి పథకం దేశంలో ఎక్కడా లేదన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జూన్ 30 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులు, కళ్ళద్దాలు ఇవ్వడంతో పాటు అవసరమైన వారికి ఆపరేషన్‌లు కూడా ఉచితంగానే చేస్తారని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల 22 వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 1.53 లక్షల మందికి రీడింగ్ కళ్ళద్దాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట్, బీఆర్ఎస్ పార్టీ నాంపల్లి నియోజకవర్గ నాయకులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

పేదింటి ఆడపడుచులకు అండగా కెసిఆర్: ఎమ్మెల్యే మాగంటి

ఎర్రగడ్డలో కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మాగంటిగోపినాథ్

యూసుఫ్‌గూడ, జనవరి 24, ప్రభాతవార్త : పేదింటి ఆడపడుచులకు అండగా నిలిచే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని జూబ్లి హిల్స్ శాసనసభ్యులు మాగంటిగోపినాథ్ అన్నారు. మంగళవారం ఎర్రగడ్డలో దాదాపు 25మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదలను ఆదుకుంటున్నారన్నారు. ఆడపిల్లలకు, ఆడపిల్లల తల్లిదండ్రులకు అప్పులు చేయకుండానే పెళ్ళిళ్ళు చేసే విధంగా ఈపతకం ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పోరేటర్ మహ్మద్ షరీఫ్, డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు డి.సంజీవ, వార్డు సభ్యులు రాము, గంటా మల్లేష్, యాదగిరి, నర్సింగరావు, సయ్యద్ రసూల్, సాయిరూపేష్, శ్రీకాంత్, ముస్తాక్, బాలకృష్ణ, శ్రావన్‌పటేల్, బాలు, మహిళా నాయకురాలు కళ్యాణి, ఉష, సుజాత, సుధ, మని, వాణి, అమృత, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల పిఆర్‌సి 31లోపు ప్రకటించాలి

లేకుంటే ఫిబ్రవరి 2న విద్యుత్ సౌధను ముట్టడిస్తాం

తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ

సిఎండీకి వినతిపత్రం ఇస్తున్న జేఏసీ నేతలు

హైదరాబాద్, జనవరి 24,ప్రభాతవార్త: ఈనెల 31లోపు విద్యుత్ ఉద్యోగుల పిఆర్‌సి ప్రకటించకుంటే ఫిబ్రవరి 2న విద్యుత్ సౌధను ముట్టడిస్తామని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ తెలిపింది. ఈమేరకు మంగళవారం జేఏసీ చైర్మన్ సాయిబాబు, కన్వీనర్ పి.రత్నాకర్‌రావుల ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం ట్రాన్స్‌కో,జెన్‌కో సిఎండీ ప్రభాకర్‌రావును కలిసి వినతిపత్రం అందజేసింది. ఈసందర్భంగా జేఏసి నేతలు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల వేతన ఒప్పదం గతేడాది మార్చి 31తోనే ముగిసిందని కొత్త సవరణను ఏప్రిల్ 1నుంచి అమలు చేయాల్సి ఉందన్నారు. అయితే దీనిపై పిఆర్ఎన్‌సి -2022 కమిటీని మేనేజ్‌మెంట్ ఏర్పాటు చేసి 10 నెలలు కావస్తున్నా కమిటీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. కావున 2.10.1999 నుంచి 31.08.2004లోపు విద్యుత్ ఉద్యోగులుగా నియమితులైన వారికి ఈపిఎఫ్,జిపిఎఫ్ అమలు చేయడాలని, అలాగే వేతన సవరణ ఖరారు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 1న నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపి ఫిబ్రవరి 2న రాష్ట్రంలోని విద్యుత్ ఉద్యోగులందరితో కలిసి విద్యుత్ సౌధను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు ఈ.శ్రీధర్, బిసిరెడ్డి, సదానందం, శ్యాం మనోహర్, భానుప్రకాష్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ఈశ్వర్‌గౌడ్, నెహ్రూ,తులసి నాగరాజి, అనిల్‌కుమార్, రాధాకృష్ణ, కుమారస్వామి, బాలరాజ్ పాల్గొన్నారు.

150 కేజీల గంజాయి పట్టివేత.. నలుగురు నిందితుల అరెస్ట్

రెండు కార్లు, నాలుగు సెల్‌ఫోన్లు, రూ,9వేలు స్వాధీనం

కారులో తనిఖీలు చేస్తున్న డివి క్రిష్ణప్రసాద్, ఆర్ఐలు భారతి, శ్రీలక్ష్మీ

దుండిగల్, జనవరి 24 ప్రభాతవార్త : గుట్టుచప్పుడు కాకుండా గంజాయి తరలిస్తున్న నలుగురు నిందితులను దుండిగల్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద గంజాయి, కార్లు, సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. సివ రమణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...భద్రాద్రి కొత్తగూడేం ప్రాంతానికి చెందిన బానోత్ చందర్(32), సూర్యపేట పరిధి పెన్‌పహాడ్ ప్రాంతానికి చెందిన లునావత్ నాగేశ్(30), గండు అంజయ్య(21), నునావత్ వెంకటేష్(24) స్నేహితులు. వీరందరూ జల్సాలకు అలవాటు పడి అక్రమ మార్గాన డబ్బు సంపాదించేందుకు గంజాయి విక్రయాన్ని ఎంచుకున్నారు. 23న నలుగురు కలిసి భద్రాచలం టౌన మణుగూర్ ఎక్స్‌రోడ్డు నుండి మారుతి ఎస్ఎక్స్4, హోండా సిటి రెండు కార్లలో గంజాయిని లోడ్ చేసుకొని హైదరాబాద్ మీదుగా మహారాష్ట్రలోని తుల్జాపూర్‌కు బయలుదేరారు. సదరు వాహనాలు ఓఆర్ఆర్ మీదుగా వస్తూ దుండిగల్ ఎగ్జిట్ వద్ద సర్వీస్‌రోడ్డులోకి ప్రవేశిస్తాయని పక్కా సమాచారం అందుకున్న శంషాబాద్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో డివి క్రిష్ణప్రసాద్ దుండిగల్ పోలీసులు, రెవెన్యూ ఆర్ఐలతో కలిసి ఔటర్‌రింగురోడ్డు దుండిగల్ రోటరీ-1 వద్ద పహారా వేశారు. మధ్యాహ్నం 2:30గంల సమయంలో ఎస్కార్ట్ వాహనం మారుతి ఎస్ఎక్స్4 వాహనం రాగానే అడ్డగించిన పోలీసులు అందులో ఉన్న వెంకటేష్, నాగేశ్‌లను అదుపులోకి తీసుకొని విచారించగా మేము గంజాయి తరలిస్తున్న వాహానానికి ఎస్కార్ట్‌గా వస్తున్నట్లు పేర్కొన్నారు. మరో 10-15 నిమిషాల్లో హోండా సిటి కారు వస్తుందని వారు చెప్పినట్లుగా వారి వెనుకాల వచ్చిన కారును ఆపి అందులో ఉన్న చందర్, అజయ్‌లను అదుపులోకి తీసుకొని వాహనం తనిఖీలు చేవట్టారు. కారు డిక్కీలో రెండు కేజిల చొప్పున ప్యాక్ చేసి 75 ప్యాకెట్ల గంజాయి మొత్తంగా 150కేజీలు ఉన్నట్లు గుర్తించారు. నలుగురు నిందితులను విచారించగా తుల్జాపూర్‌కు తరలిస్తున్నట్లు పేర్కొని నేరం అంగీకరించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు 150కేజీల గంజాయి, నాలుగు సెల్‌పోన్లు, రూ,9వేల నగదు, రెండు కార్లు స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించారు. ఈదాడులలో దుండిగల్ పోలీసు సిబ్బందితో పాటు రెవెన్యూ ఆర్ఐలు భారతి, శ్రీలక్ష్మీ పాల్గొన్నారు. చాకచక్యంగా వ్యవహరించి పెద్ద ఎత్తున గంజాయిని పట్టుకున్న సివ రమణారెడ్డి, డివి క్రిష్ణప్రసాద్, సిబ్బందిని బాలానగర్ డిసిపి అభినందించారు.

త్యాగరాజస్వామి పంచరత్నకీర్తనలు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందాయి

ప్రసంగిస్తున్న డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

చిక్కడపల్లి, జనవరి 24 ప్రభాతవార్త: త్యాగరాజస్వామి పంచరత్న కీర్తనలు సంగీత ప్రపంచంలోనే అరుదైన గుర్తింపు పొందాయని తెలంగాణ టీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. ఆయనవల్లే శాస్త్రీయ సంగీతానికి ప్రపంచ వ్యాప్తిగా ప్రతిష్ట వచ్చిందని పేర్కొన్నారు. తెలంగాణ నాయీ బ్రాహ్మణ యువశక్తి సంఘం, మంగళవాద్య కళాకారుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సద్గురు త్యాగరాజ స్వామి 3వ ఆరాధన మహోత్సవాలు మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ప్రారంభమయ్యాయి. అంతకుముందు ఊరేగింపు బాగ్‌లింగంపల్లి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నుంచి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ వరకు సాగింది.

కంటోన్మెంట్ అభివృద్ధికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే సాయన్న

మోండా డివిజన్‌లోని అంబేద్కర్ నగర్‌లో రూ.42 లక్షల వ్యయంతో డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సాయన్న, కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

కంటోన్మెంట్, జనవరి 24 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. మంగళవారం మోండా డివిజన్‌లోని రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో రూ.42 లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం పనులను కార్పొరేటర్ కొంతం దీపిక నరేశ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను దశలవారిగా పరిష్కరించేందుకు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైన తన దృష్టికి తెచ్చినట్లైతే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం క్రిష్ణ, ఏఈ శ్రవంతి, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, మాజీ కో-అప్షన్ సభ్యుడు నర్సింహ్మా ముదిరాజ్, టిఆర్ఎస్ నాయకులు పిట్ల నాగేశ్, తేజ్‌పాల్, నాగినేని సరిత, నివేదిత, శ్రవంతి, సదానంద్ గౌడ్, బత్తుల నారాయణ, రాము, పరశరామ్, చిన్న వీరయ్య, కొంతం నరేశ్, పనస సంతోష్, జోడి బ్రదర్స్, బస్తీ పెద్దలు అంజయ్య ముదిరాజ్, రౌతు రాజయ్య, పంగ రాజయ్య తదతరులు పాల్గొన్నారు.

గురుకుల జూనియర్ కళాశాలలో ప్రవేశపరీక్షకు దరఖాస్తులు: ప్రిన్సిపాల్ వినోలా

కంటోన్మెంట్, జనవరి 24 ప్రభాతవార్త: సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థలో ఇంటర్మీడియట్‌లో చేరేందుకు 2023-24 విద్యా సంవత్సరంలో ఇంటర్ ప్రవేశపరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మహేంద్రహిల్స్ ప్రిన్సిపాల్ వినోలా తెలిపారు. ఆమె విలేకర్లతో మాట్లాడుతూ గురుకుల సంస్థలోని గౌలి దొడ్డిలో (బాలబాలికలకు), సిల్కర్, షేక్‌పేట్,నారాన్‌సింగ్, వికారాబాద్, సిఓఈలలో చేరేందుకు ఈ నెల 31లోపల ప్రవేశపరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. సాంఘీక సంక్షేమ గురుకుల విద్యా సంస్థ సిఓఈ సెక్ట్ 2023-24 సంబంధించిన నోటిఫికేషన్ ప్రకారం ఈ నెల 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మార్చి 5వ తేదీన ప్రవేశపరీక్ష ఉంటుందన్నారు. సిఓఈలో అడ్మిషన్లు పొందిన వారికి ఇంటర్మీడియట్ తరగతుల బోధనతో పాటు ఐఐటీ, నీట్ పరీక్షలకు సంబంధించిన ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు.

రైలుఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

నాంపల్లి, జనవరి 24 ప్రభాతవార్త : నాంపల్లి జీఆర్‌పి పరిధిలోని హఫీజ్‌పేట చందానగర్ రైల్వేస్టేషన్ల మధ్య ఒక గుర్తుతెలియని రైలుఢీకొని ఒక వ్యక్తి మృతిచెందిన దుర్ఘటన చోటుచేసుకుంది. జీఆర్‌పి హెచ్‌కానిస్టేబుల్ ఎ.శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం బతుకుదెరువు కోసం రైలుపట్టాల వెంబడి ఖాళీ బాటిళ్లు, వ్యర్థ వస్తువులను ఏరుకొనే ఒ క గుర్తుతెలియని యువకుడు ఆ క్రమంలో గతవారం హఫీజ్‌పేట చందానగర్ రైల్వేస్టేషన్ల మధ్య కిలోమీటరు నంబరు 163/19-17 వద్ద అప్‌లైన్లో రైళ్ల రాకపోకలను గమనించకుండా వేగంతో వస్తున్న రైలుఢీకొనగా ఎగిరిపడి ట్రాక్‌పక్కనే ఉన్న డ్రైనేజీ కాలువలోపడి తీవ్రగాయలతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి వయస్సు 45-50. ఎత్తు 5.5అడుగులు. గుండ్రని ముఖం, తెల్ల నల్లవెంట్రుకల జుట్టు. మృతుడు ఆకాశనీలంరంగు, లేతపసుపు రంగు షర్టులు, తెల్లరంగు బనియన్, లేత చాకొలేట్‌రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. పంచనామా అనంతరం మృతుడు శవాన్ని ప్రభుత్వ ఉస్మానియా ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మార్చురీలో భద్రపరిచినట్లు, మృతుడు సంబంధీకులు పూర్తి వివరాలకు నాంపల్లి జీఆర్‌పి పోలీసుస్టేషన్ నంబరు 040-23202238 లేదా హెడ్‌కానిస్టేబుల్ ఎ.శ్రీనివాసులు మొబైల్ నంబరు 7901151889లో సంప్రదించవచ్చునని తెలిపారు.

వ్యాధయాలను కదిలించి ఓలలాడించేవి గజల్స్

తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

ప్రపంచ విపంచి గజల్స్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రమణాచారి, గౌరీశంకర్, వడ్డేపల్లికృష్ణ, వరప్రసాదరెడ్డి తదితరులు

రవీంద్రభారతి, జనవరి 24 ప్రభాతవార్త : మనస్సుకు హత్తుపోయి హృదయాలను కదిలించి ఓలలాడించేవి గజల్స్ అని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి అన్నారు. వడ్డేపల్లి కృష్ణ పద్యాలను, నాటికలు, గేయాలను, రేడియో, సినీ, లలితగీతాలను వ్రాస్తూనే నేడు గజళ్లనూ వ్రాసి ప్రపంచానికి ప్రపంచ విపంచి పేరుతో అందించడం హర్షదాయకమంటూ ఆయన బహుముఖీన ప్రజ్ఞాపాటవాలను కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో కలహంసి ఆర్ట్స్, కొమర్రాజు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ జాతీయకవి డా. వడ్డేపల్లికృష్ణ రచించిన ప్రపంచ విపంచి గజళ్ల సంపుటి ఆవిష్కరణ, అంకితోత్సవం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఘనంగా జరిగింది. డా. అయాచితం శ్రీధర్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి గౌరవ అతిథులు జూలూరు గౌరీశంకర్, గద్దం శ్యామల, డా. స్వరూప, రచయిత డా. వడ్డేపల్లి కృష్ణ, కె.వి.జ్ఞానకుమార్, డా. కె.వి.రమాకాంత్‌రావు తదితరులతో కలిసి డా. వడ్డేపల్లి కృష్ణ రచించిన ప్రపంచ విపంచి గజళ్ల సంపుటిని ఆవిష్కరించి తొలిప్రతిని శాంతా బయోటెక్నిక్స్ ఛైర్మన్ పద్మభూషణ్ డా. కె.ఐ.వరప్రసాదరెడ్డికి అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం రచయిత వడ్డేపల్లికృష్ణ, జూలూరు గౌరీశంకర్, వరప్రసాదరెడ్డిలు ప్రసంగించారు. సభకుముందు గాయని వి.కె.దుర్గచే ప్రపంచ విపంచి గజళ్ల గానం స్రావ్యంగా సాగి ఆహుతులైన రసజ్ఞులకు వీనులవిందు చేస్తూ ఎంతగానో అలరించాయి.

74వ గణతంత్ర దినోత్సవాలకు సిద్ధమైన పాతబస్తీ

క్రీడాకారులు అంతర్జాతీయ క్రీడా రంగాల్లో ప్రతిభ కనబర్చాలి : జంపనప్రతాప్

బోయిన్‌పల్లి ప్లేగ్రౌండ్‌లో అథ్లెటిక్స్‌ను సన్మానిస్తున్న జంపనప్రతాప్

అడ్డగుట్ట, జనవరి 24 ప్రభాతవార్త: వివిధ క్రీడా రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో ప్రతిభకనబర్చి కంటోన్మెంట్‌కు మంచి పేరు తీసుకురావాలని బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. ఈ నెల 21 నుంచి రెండు రోజుల పాటు మెదక్ ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్‌మీట్‌లో ఓవరల్ ఛాంపియన్‌షిప్ సాధించిన క్రీడాకారులను మంగళవారం కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చీఫ్‌ప్యాట్రన్ జంపన ప్రతాప్, మేడ్చెల్ జిల్లా అథ్లెటిక్ అధ్యక్షుడు మర్రి లక్ష్మారెడ్డిలు అభినందించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ప్రభుకుమార్ గౌడ్, సత్య నారాయణ, మునిరాజ్, కోచ్‌సాయిబాబా యాదవ్, స్టాన్‌లీ, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రలతో అభివృద్ధి పనులు

పిఆర్ నగర్‌లో సిసిరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

యూసుఫ్‌గూడ, జనవరి 24, ప్రభాతవార్త : ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికపుడు బస్తీల కాలనీలలో పాదయాత్రలు నిర్వహించి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం మోతీనగర్ ప్రాంతంలోని పిఆర్‌నగర్ పార్కువద్ద అవంతి నగర్ తోటలో సిసిరోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికపుడు నిదులు కేటాయించి పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ తూము శ్రావన్‌కుమార్, పిఆర్‌నగర్ కాలనీ అద్యక్షులు వి.ఉదయ్ కుమార్, కార్యదర్శి వంశీ, జమాంగీర్, ప్రమీల, అజయ్‌సింగ్, లలిత్‌మోహన్, గోపాల కృష్ణ, రేవతి, నరేందర్, లక్ష్మారెడ్డి, హరినాథ్, శంకర, నాగుల సత్యం, సిహెచ్ సత్యనారాయణ, తిరుపతి, మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్, జనవరి 24 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 25వ తేదీ బుధవారం ఉదయం 10 నుంచి 12 గంటలు వరకు కిల్వత్ ఫీడర్ పరిధిలో,11 నుంచి 12 వరకు లాడ్‌బజార్ ఫీడర్ పరిధిలో,3 నుంచి 5 వరకు దూద్‌బౌలి, రూప్‌లాల్ ఫీడర్ల పరిధులలో,10 నుంచి 5 వరకు కందికల్ 11 కెవి ఫీడర్ పరిధిలో,12 నుంచి 1 వరకు ముస్తాఫా నగర్ ఫీడర్ పరిదిలో, 3 నుంచి 4 గంటలు వరకు అలియాబాద్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని సిబిడి అధికారులు తెలిపారు.

కంటి పరీక్షలు చేయించుకున్న కార్పోరేటర్

కంటి పరీక్షలు చేయించుకుంటున్న కార్పోరేటర్ దొడ్ల

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 24, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలో గల పీజెఆర్ నగర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని స్థానిక కర్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సందర్శించి స్వయంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో అంధత్వాన్ని దూరం చేయాలనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో దశ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దొడ్ల రామకృష్ణగౌడ్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అగర్వాల్ సమాజ్ సహాయత ట్రస్ట్ ఆత్మ గౌరవ్ భవన నిర్మాణానికి భూమి పూజ

చార్మినార్, జనవరి 24 ప్రభాతవార్త : అగర్వాల్ సమాజ్ సహాయత ట్రస్ట్ ఆత్మ గౌరవ్ భవన నిర్మాణానికి ఈ నెల 25వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు ఉప్పల్‌లో భూమి పూజ జరుగుతుందని ట్రస్ట్ కోశాధికారి కపూర్‌చంద్ గుప్త తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అగర్వాల్ సమాజ్ సహాయత ట్రస్ట్ ఆత్మ గౌరవ భవన నిర్మాణం కోసం ఉప్పల్ ్‌లో మూడు ఎకరాల భూమి మంజారు చేసినందుకు ట్రస్ట్ తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆయన తెలియజేశారు.అగర్వాల్ సమాజ్ సహాయత ట్రస్ట్ ఆత్మ గౌరవ్ భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కె.తారక రామారావు విచ్చేయనున్నారని ఆయన తెలియజేశారు.పలువురు ప్రముకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఆయన తెలిపారు.

మహారాణప్రతాప్ సేవా సమితీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న సమితి ప్రతినిధులు విజయ్,దినేష్ సింగ్, మనోజ్ సింగ్, జీవన్ సింగ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు

వైభవంగా జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు

బాలికలకు కుట్టుమిషన్లు అందజేస్తున్న సెషన్స్‌జడ్జి పాపిరెడ్డి. రాధికా జైశ్వాల్ తదితరులు

నాంపల్లి, జనవరి 24 ప్రభాతవార్త : మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో మెట్రోపాలిటన్ న్యాయ సేవా ధికార సంస్థ ఛైర్మన్, సెషన్స్ జడ్జి పాపిరెడ్డి అధ్యక్షతన మెట్రోపాలిటన్ న్యాయ సేవా ధికార సంస్థ ఆధ్వర్యంలో, కేరింగ్ హ్యాండ్స్ ఎన్జీవోల సమన్వయంతో జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సెషన్స్‌జడ్జి పాపిరెడ్డి మాట్లాడుతూ బాలికలు అమలులో ఉన్న పేదరిక నిర్మూలన పథకం నల్సా 2015ను అవగాహన చేసుకొని అన్నివిధాల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ప్రాథమిక హక్కులు, ప్రయోజనాలు అందే లా తమవంతు కృషిచేస్తామన్నారు. అనంతరం పాపిరెడ్డి చేతులమీదుగా లబ్దిదా రులైన పలువురు బాలికలకు కుట్టుమిషన్లను అందజేశారు. కుట్టుమిషన్లు పొందిన బాలి కలు ఎంతో ఆనందంతో జడ్జి పాపిరెడ్డి, కేరింగ్‌హ్యాండ్స్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్రోపాలిటన్ న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి రాధికా జైశ్వాల్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు

న్యాయ అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శంకర్ శ్రీదేవి

హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త : మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో మంగళవారం అల్వాల్‌లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శంకర్ శ్రీదేవి అధ్యక్షత వహించి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు.న్యాయ సేవాధికార సంస్థల చట్టాలు, ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి దిలీప్‌కుమార్ నాయక్, జిల్లా కోర్టుల న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కోట రామచంద్రారెడ్డి పాల్గొని జాతీయ బాలికల దినోత్సవం గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సునిత, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆధ్యకళ రక్షణకు మ్యూజియం ఏర్పాటు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న తిరుమల్‌రావు

హైదరాబాద్, జనవరి 24,ప్రభాతవార్త:"ఆద్యకళ "రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం మ్యూజియం ఏర్పాటు చేయాలని ఆద్యకళ మ్యూజియం పరిరక్షణ కమిటీ డిమాండ్ చేసింది. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న, గంటా చక్రపాణి , రామచంద్రమూర్తి, కె.శ్రీనివాస్, పొట్లపల్లి వరప్రసాద్ తదితరులు హాజరై మాట్లా డారు. జయధీర్ తిరుమలరావు తన జీవితకాలంలో సేకరించిన అధ్యకళను భద్రపరచడం కోసం మ్యూజియం ఏర్పాటు చేయాలని ఆది రాష్ట్ర ప్రభుత్వం చేస్తేనే బాగుటుం దన్నారు. ఎందుంకటే అది తెలంగాణ ఉద్యమానికి సంబంధించిన ఆస్తి కాబట్టి అని తెలిపారు జయధీర్ తిరుమలరావు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల సంస్కృతే మన దేశ సంస్కతి అని తాను సేకరించినవన్నీ రాజుల కు సంబంధించినవి కావని,అట్టడుగు వర్గాలకు చెందిన ప్రజల వస్తువులు సేకరించానన్నారు. ఇవన్నీ తాను అనుకొని చేయలేదని అనుకోకుండా జరిగిందన్నారు.

పాలిమర్ కంపెనీలో అగ్నిప్రమాదం

పేట్‌బషీరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: జీడిమెట్ల పారిశ్రామికవాడలోని పాలిమర్ కంపెనీలో అగ్నిప్రమాదం సంభవించిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. జీడిమెట్ల, దూలపల్లి రోడ్డులో ఉన్న బీఎస్సార్ పాలిమర్ పరిశ్రమలో సోమవారం రాత్రి మంటలు చెలరేగి చుట్టుపక్క వ్యాపించాయి. ఈ విషయం గ్రహించిన స్థానికులు పేట్‌బషీరాబాద్ పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. సోమవారం పారిశ్రామికవాడలోని పరిశ్రమలకు సెలవు ఉండడంతో కంపెనీలో ప్రమాదం సంభవించిన సమయంలో కార్మికులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ అగ్ని ప్రమాదం షార్ట్ సర్క్యూట్‌తోనే జరిగినట్లు ప్రాథమిక సమాచారం.

హిమాయత్‌నగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులు సకాలంలో పూర్తిచేయాలి : డివిజన్ కార్పొరేట్ మహాలక్ష్మి రామన్‌గౌడ్

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ మహాలక్ష్మీ రామన్‌గౌడ్

నాంపల్లి, జనవరి 24 ప్రభాతవార్త : హిమా యత్‌నగర్ డివిజన్ లోని వివిధ అభివృద్ధి పనులను సకా లంలో పూర్తిచేయాలని సంబంధిత విద్యుత్, జలమండలి, వీధిదీపాలు, మున్సిపల్, అటవీశాఖ అధికారులతో తన కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో హిమా యత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్‌గౌడ్ కోరారు. అంతేకాక మున్సిపల్, జలమండలి అధికారులను సమన్వయం తో పని చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో డిసి వేణుగోపాల్, జ్యోతిబాయ్, సన్యాసిరావు, మహేందర్‌రెడ్డి, సిబ్బందితోపాటు బిజెపి రాష్ట్ర నాయకులు జి.రామన్‌గౌడ్, నర్సింగ్‌గౌడ్, మహేష్, జైశ్వాల్, మల్లేష్, శేఖర్, ప్రవీణ్, హితేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తమిళ సంఘం ఆధ్వర్యంలో వార్షికోత్సవాలు

చిక్కడపల్లి, జనవరి 24 ప్రభాతవార్త: తెలంగాణ తమిళ సంఘం ఆధ్వర్యంలో వార్షికోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించబోతున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.కె.బోస్, ప్రధాన కార్యదర్శి ఎస్.రాజ్‌కుమార్ వివరించారు. సంఘం ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో 29న సాయంత్రం 'ముప్పెవరం విజా' పేరుతో నిర్వహించే పొంగల్ విజా, తమిళార్ విజా కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఎం.కె.బోస్ మాట్లాడుతూ ఈ ఉత్సవాలలో భాగంగా పొంగల్ తయారీ, ఆటలు, డ్రాయింగ్ పోటీలు, సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు, తమిళ క్విజ్ తదితర కార్యక్రమాలుంటాయని, హైదరాబాద్ నగరంలోని తమిళ భాష మాట్లాడే ప్రతి ఒక్కరు తాము నిర్వహించే కార్యక్రమంలో పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో తమిళ సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు పి.ధర్మసీలాన్, కోశాధికారి ఎన్.నెహ్రూశాస్త్రి, టి.కుమారరాజన్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

బస్తీ సంఘాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

చిక్కడపల్లి, జనవరి 24 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజవర్గంలోని అన్ని డివిజన్‌లలోని బస్తీ సంఘాలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని స్థానిక ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. సోమవారం రామ్‌నగర్ ఎస్సార్టీ కాలనీ కమిటీ నూతన సభ్యుల సత్కార సభ జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై సత్కరించి అభినందించారు. బస్తీ సంఘం అధ్యక్షుడు విజయరావు, మిగతా కార్యవర్గసభ్యులు బల్వీర్‌కుమార్, మధు, శశికళ, అనీల్ అబ్రహం, నాను, రత్నాకర్, జోయల్, నసీసా పాల్గొన్నారు.

కళాశాలలో సమన్వయ్ ఫెస్ట్ ప్రారంభం

సమన్వయ్ ఫెస్ట్‌లో ముఖ్య అతిథులు

జీడిమెట్ల, జనవరి24 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్‌బషీరాబాద్ శివ శివాని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో మంగళవారం సమన్వయ్ ఫెస్ట్ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కళాశాల విద్యా సంస్థ అధ్యక్షుడు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆర్తి సంపతి అధ్యక్షతన జరిగిన ఈ ఫెస్ట్‌కు హెడ్ పీపుల్ డెవలప్‌మెంట్ జె.వెంకట్,అపర్ణ కన్‌స్ట్రక్షన్ ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హా జరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞా ణాన్ని అందిపుచ్చుకోవాలని, అప్పుడే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడం సులభమవుతుందన్నారు. ఈ ఫెస్ట్‌కు తెలుగు రాష్ట్రాలనుంచి సుమారు 1500మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఫెస్ట్‌లో శ్రేష్ఠ ది యంగ్ మేనేజర్, సంఖ్యా, అడ్వెంచర్, స్టార్ట్‌అప్, బుల్స్ అండ బేర్స్, బిజినెస్ క్విజ్, ఇన్ఫార్మల్ ఈవెంట్స్, ఫ్యాషన్ ఫీస్టా, ట్రెజర్ హంట్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.శైలేష్ సంపతి,దీపికా సంపతి, డైరెక్టర్ ఎస్వీ రమణారావు, సమన్వయ్ కో-ఆర్డినేటర్లు తిరుమల్‌రెడ్డి, చైతన్య, బాలాంజిరెడ్డి, స్టూడెంట్ కోఆర్డినేటర్లు హేమంత్‌రెడ్డి, సామ్‌సన్, విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సమస్యలపై దృష్టి సారించాలి

సాంకేతిక వార్షికోత్సవ వేదికపై ముఖ్య అతిథులు

నిజాంపేట్, జనవరి24 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి పీఎన్‌ఆర్ విజ్ఞాన్‌జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో మంగళవారం 23వ సాంకేతిక వార్షికోత్సవం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ ప్రత్యేక అధికారి లంకా రమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొని 'కన్వర్జెన్స్ 2023' సదస్సు సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లంకా రమాదేవి మాట్లాడుతూ భారత దేశం అతి త్వరలోనే ప్రబల శక్తిగా ఎదగనుందని, సాంకేతికాభివృద్ధి, అంకు సంస్థలకు అనువైన వాతావరణం, యువ జనాభా దీనికి దోహదం చేయనున్నాయన్నారు. సామాజిక సమస్యలపై దృష్టి సారించి కృత్రిమ మేధ వంటి నవీన సాంకేతికతలు ప్రభావవంతమైన పరిష్కారాలను కల్పించడానికి ఉపయోగించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టాస్క్(టీఏఎస్‌కె), టీ-హబ్, వీ-హబ్, టీ-వర్క్స్,రిచ్ వంటి సంస్థల ద్వారా సృజనాత్మకమైన ఆవిష్కరణలకు సహకారం అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో డా.జె. సత్యసాయి కుమార్, కళాశాల ప్రధాన అధ్యాపకులు డా.సి.డి.నాయుడు, డా.బి.చెన్నకేశవరావు, జె.ఎస్.రావు, అచ్యుతరామ ప్రసాద్, డా.మోనికా నాగ్‌పాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కేంద్రాన్ని సందర్శించిన మాజీ కార్పొరేటర్

జీడిమెట్ల, జవరి 24 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియో జకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతూ రోజుకు సుమారు 100 నుంచి 150మందికి పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించామన్నారు. కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని, డి విజన్‌లో ఏ ఒక్కరు కంటి సమస్యలతో బాధపడకూడదన్నారు. అదే విధంగా కంటి పరీక్షల నిమిత్తం వచ్చే రోగులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్, శేషు, రాంబాబు, భద్రయ్య,వాజిద్, తదితరులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

'ఏకలవ్య' భవన్‌కు రూ.24కోట్లు కేటాయించాలి

తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

చిక్కడపల్లి, జనవరి 24 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎరుకల జాతిని అభివృద్ధికిని దృష్టిలో ఉంచుకుని 'గిరిజన భవన్' కోసం ప్రభుత్వం రూ.24కోట్లు కేటాయించిందని, అదే తరహాలో ఏకలవ్య భవనానికి కూడా రూ.24కోట్లు కేటాయించాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెంబసారం కృష్ణ, కూరాకుల కృష్ణ డిమాండ్ చేశారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంజరిగింది.

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఎరుకల జాతిని ప్రస్తుత ప్రభుత్వం విస్మరిస్తోందని, రాజకీయపరంగా ఒక్క నామినేటెడ్ పోస్టు కూడా ఇవ్వలేదని, గుర్తింపు కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు నిమ్మ చంద్రయ్య, కూరాకుల రేణుకుమార్, కూతాడి నర్సింహులు, కోశాధికారి విజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు దేవసరి కృష్ణ, నర్సింహా, కుర్ర యజ్ఞేష్, రవి, నర్సింహా, నర్సింగరావు, కార్యదర్శులు కిషన్‌లాల్, బాబురావు, శ్యామ్ ప్రేమ్‌కుమార్, బీరస్వామి, అశోక్, కోశాధికారిగా విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్‌లోని పలు సర్వే నెంబర్లపై నిషేదం తొలగించాలి

కోఆప్షన్ సభ్యులు దత్తాత్రేయ శాస్త్రి

సమావేశంలో మాట్లాడుతున్న కోఆప్షన్ మెంబర్ శాస్త్రి తదితరులు

హైదరాబాద్, జనవరి 24,ప్రభాతవార్త: బోడుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 284 ఎకరాల్లో సుమారు 70కాలనీలు, 22వేలుకపైగా ఇండ్లు ఉన్నాయని అయితే సర్వే నెంబరన 44నుంచి 150వరకు ఉన్న పలు సర్వే నెంబర్లలో నిర్మించిన ఇండ్లకు రిజిస్ట్రేషన్లు జరగడం లేదని దీనిపై ప్రభుత్వం స్పందించిన తగిన న్యాయం చేయాలని బోడుప్పల్ కార్పొరేషన్ కోఆప్షన్ మెంబర్ దత్తాత్రేయశాస్త్రి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివిధ కాలనీ వాసులు టి.ఏ లింకన్, సందీప్‌లతో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా శాస్త్రి మాట్లాడుతూ బోడుప్పల్ కార్పొరేషన్‌లో 2019 నుంచి బోడుప్పల్‌లోని కొన్ని సర్వే నెంబర్లలో రిజిస్ట్రేషన్ కాకుండా ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ ఓరల్ ఇనస్ట్రక్షన్స్ ద్వారా ఆపివేయడం జరిగిందన్నారు. 1995 నుంచి 2019 వరకు గ్రామపంచాయితీగా, పట్టనంగా, కార్పొ రేషన్‌గా అభివృద్ధి చెందిన దాన్ని ఉప్పల్ సబ్‌రిజిస్ట్రార్ ఒక్కరి ఇచ్చిన లెటర్ ద్వారా అప్రజాస్వామైన విధానంతో ఆపివేయడం ఏంటని ప్రశ్నించారు. దీంతో రిజిస్ట్రేషన్స్ లేక మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడు తున్నారని లోన్లు రాక పిల్లల పెద్దచదువులకు లోన్లు అప్లై చేయద్దామన్నా ఆసర్వే నంబర్లు ధరణిలో లేవని ఆపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఆయా సర్వేనంబర్లలోని నివాస స్థలాలను రిజిస్ట్రేషన్ చేయడం తోపాటు ఇంటిపన్నులు వసూలు చేస్తూ కోట్లు ఖర్చు చేసి రోడ్లు, విద్యుత్, వాటర్ ట్యాంక్, పైప్‌లైన్లు వేస్తున్నారని కానీ అమ్మడం కొనడం లాంటివి జరగడం లేదన్నారు. కావున మంత్రి కెటిఆర్ తమ సమస్యలపై దృష్టిసారించి బోడుప్పల్‌లోని వందలాది కుటుంబాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

సమస్యల పరిష్కారానికి మిషన్ భగీరథ కార్మికుల ఛలో అసెంబ్లీ

ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు

హైదరాబాద్ (నాంపల్లి), జనవరి 24 ప్రభాతవార్త : గత అనేక సంవత్సరాలు మిషన్ భగీరథ సంస్థలో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పనిచేస్తున్నా చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్న వీరి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాన్ని అనేక పర్యాయాలుగా అడిగినా ఏమాత్రం పరిష్కరించనందుకు నిరసనగా ఫిబ్రవరి 6వ తేదీన ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కార్మికుల జెఏసి ప్రకటించింది. ఈమేరకు మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ఏఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో జెఏసి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎం.నరసింహా (ఏఐటియుసి), వంగూరి రాములు (సిఐటియు), మద్దెల రవి(టిఆర్ఎస్కెవి), కె.నూర్యం (ఐఎఫ్‌టియు)లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఇంటింటికి నీరు అందించే మిషన్ భగీరథలో పనిచేస్తూ నిర్విరామంగా తమ విధులను సక్రమంగా నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి అనేక ప్రతిష్టాత్మక అవార్డులతో పేరుప్రఖ్యాతులు తీసుకువస్తున్నప్పటికీ అందులో పనిచేస్తున్న కార్మికులు కనీస వేతనాలకు కూడా నోచుకోకుండా దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని వారు తీవ్ర ఆవేదన తెలియజేశారు. గతంలో కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి అనేక విజ్ఞప్తులు చేసినా మెగా ఎల్ఎన్టీ లాంటి బడాసంస్థలు కార్మికుల్ని దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నాయేతప్ప శ్రమకుతగ్గ ఫలితమివ్వడం లేదని, వారిని రాష్ట్రప్రభుత్వం కూడా నియంత్రించలేకపోతున్నదని, రాష్ట్రవ్యాప్తంగా 20వేలమంది కార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నా ప్రభుత్వం శ్రద్ధచూపడంలేదని,పై విషయాలను రాష్ట్రప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో జనవరి 31న ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని, రాష్ట్రవ్యాప్త కార్మికవర్గం వేలాదిగా తరలివచ్చి ఫిబ్రవరి 6న జరిగి ఛలో అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని, తద్వారా కార్మికుల్ని దోచుకుంటున్న సంస్థలకు కనువిప్పు కల్పించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికులపట్ల అశ్రద్ధ విడనాడి కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగభద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, వారాంతపు సెలవులు, పండుగ, జాతీయ, ఆర్థిక సెలవులు వంటి మౌళిక సదుపాయాలు కల్పించకపోతే భవిష్యత్తులో పెద్దయెత్తున ఆందోళ కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జె.బాబూరావు, రమేష్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

నిట్ సం.110/EE-14/GHMC/2022-23, తేదీ:23

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు వరం : ఎమ్మెల్యే మైనంపల్లి

కళ్యాణలక్ష్మి, షాదీ ముబాకర్ చెక్కులను అర్హులకు అందిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు..

నేరేడ్‌మెట్, మల్కాజిగిరి, జనవరి 24 ప్రభాతవార్త: పేదింటి ఆడబిడ్డలకు షాదీముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలు ఓ వరం లాంటివని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు పేర్కొన్నారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని ఆనంద్ బాగ్ ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో మల్కాజిగిరి, అల్వాల్‌కు సంబంధించిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ 105 చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలోనే నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాయన్నారు. నిరుపేద పేదింటి ఆడబిడ్డల కోసం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి పథకాలు ఎంతగానో ఉపయోగపడ్డాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సుమారు 30 మంది లబ్ధి పొందడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, ఆర్ఐ వినతి, కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, సునీత రాము యాదవ్, కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, రాజ్యలక్ష్మి, సబిత అనిల్ కిశోర్ గౌడ్, జితేంద్రనాథ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, నాయకులు పిట్ల శ్రీనివాస్, మీడియా కన్వీనర్ గుండా నిరంజన్, రాముయాదవ్, అమీనుద్దీన్, ఉపేందర్ రెడ్డి, రాందాస్, మోహన్‌రెడ్డి, ఉపేందర్, బాబు, కన్నా, సూరి, బాలకిష్ణ, కిట్టు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు త్వరలోనే హెల్త్ కార్డులు : శ్రీపాల్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి

సైదాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: ఉపాధ్యాయులకు త్వరలోనే హెల్త్ కార్డులు ఇప్పిస్తామని పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. చంపాపేటలోని జడ్పిహెచ్ఎస్‌ను సందర్శించిన ఆయన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్‌టియు టిఎస్ బలపరిచిన గుర్రం చెన్న కేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీచర్లకు పదోన్నతులు, బదిలీలను ఇప్పిస్తామని చెప్పిన తాము ఈ రోజు ఆచరణలో చేసి చూపిస్తున్నామని, త్వరలోనే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇప్పిస్తామని, పిఇటి, పండిట్స్ ఉన్నతీకరణను కూడా త్వరలోనే సాధిస్తామన్నారు. పిఎస్ హెచ్ఎం పోస్టులను భర్తీ చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్షుడు కన్నయ్యగారి గోవర్ధన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సామల మహేందర్‌రెడ్డి, పత్రిక సంపాదకవర్గసభ్యులు కృష్ణారెడ్డి, నారాయణగౌడ్, నర్సింహా రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, నవీన్‌కుమార్, మధుసూధన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి: మేయర్ పారిజాత

కంటి వెలుగును ప్రారంభించిన మేయర్ పారిజాత

సరూర్‌నగర్, జనవరి 24 ప్రభాతవార్త: కంటి వెలుగు కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కోరారు. మంగళవారం కార్పొరేషన్‌లోని 3వ డివిజన్‌లో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ముఖ్య అతిథిగా హాజరై డివిజన్ కార్పొరేటర్ రామిడి మాధురి వీరకర్ణారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు ఎంతో ఉపయోగపడే ఈ కంటి వెలుగు కార్యక్రమాలు ఈ నెల 31వ తేదీ వరకు జరుగనున్న నేపథ్యంలో అందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామిడి శూరకర్ణారెడ్డి, పలువురు వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సాయినగర్ అభయాంజనేయ స్వామి ఆలయ హుండీ లెక్కింపు

హుండీని లెక్కిస్తున్న కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు

నేరేడ్‌మెట్ జనవరి24 ప్రభాతవార్త: వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయినగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంక్షేమ సంఘం భవనంలో సమావేశం నిర్వహించారు. అనంతరం కాలనీలో ఏర్పాటు చేసే అభివృద్ధి పనులు, ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు మద్దెల వెంకన్నగౌడ్, బుగ్గ ఉపేందర్‌లు మాట్లాడుతూ కాలనీ ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామన్నారు. అంతే కాకుండా ప్రభుత్వం నుండి పేదలకు రావాల్సిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందేలా చూస్తామన్నారు. అనంతరం కాలనీలోని అభయాంజనేయ స్వామి ఆలయ హుండీని లెక్కించారు. గత సంవత్సరంకంటే ఈ సంవత్సరం భక్తులు ఎక్కువగా భగవంతుడికి కానుకలను అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కాలనీ సలహాదారులు జగదీష్‌గౌడ్, కోశాధికారి సుభాష్ గుప్తా, ఉపాధ్యక్షులు గ్యారల రమేష్, కంసనాబాద్ వెంకటేష్‌చారి, సింగం వెంకటేష్, సహాయ కార్యదర్శులు రాళ్ళబండి నరేంద్రచారి, వెంకటేష్ శ్యామల, ప్రచార కార్యదర్శులు వంగరి శ్రీనివాస్, రొయ్యల మహేష్, వెంకటేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ గుంతలతో అధ్వాన్నంగా లక్ష్మారెడ్డికాలనీ రోడ్డు

ఉప్పల్ లక్ష్మారెడ్డికాలనీ రోడ్డు మధ్యలో గుంతలు తవ్వి వదిలివేయడంతో దుర్గందంగా మారిన దృశ్యం.

ఉప్పల్, జనవరి 24 ప్రభాతవార్త : ఉప్పల్ లక్ష్మారెడ్డికాలనీలో ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా డ్రైనేజీ లైన్ల కోసం గుంతలు వదిలివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉప్పల్ సబ్‌రిజిస్టార్ కార్యాలయంకు వెళ్లే రహదారిలో 2నెలల క్రితం డ్రైనేజీ పైపులు వేసేందుకు గుంతలు తవ్వారు. ఇదేక్రమంలో పురాతన డ్రైనేజీ లైన్లు ధ్వంసం అయ్యాయి. దీంతో వెంటనే మరమ్మతులు చేపట్టాల్సి ఉండగా అధికారులు దీనిపై పట్టించుకోవడం లేదని కాలనీ సంఘం నేత మేకల దయాసాగర్‌రెడ్డి పేర్కొన్నారు. రోడ్డు మధ్యలో గుంతలుతవ్వి వదిలివేయడంతో మురుగునీరు నిలిచి దుర్గందం నెలకొందని, మంచినీటి పైప్‌లైన్లు ధ్వంసం అయ్యాయని ఆరోపించారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ధ్వంసం చేసిన పైప్‌లైన్ నుంచి కాలనీలోకి మంచినీరు సరఫరా అవుతుందని, అధికారులు స్పందించి పైప్‌లైన్లకు మరమ్మతులు చేపట్టి వెంటనే పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి (ప్రభాతవార్త, సైదాబాద్)

కారెక్కిన మీర్‌పేట్ కాంగ్రెస్ నేతలు

పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న సబిత ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, జనవరి 24 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి మంగళవారం బిఆర్ఎస్‌లో చేరారు. కార్పొరేషన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బండిరాళ్ళ రాజు, సీనియర్ నాయకులు పల్లె ప్రభాకర్‌గౌడ్, శ్రీకాంత్, మహేష్, సుధాకర్‌రెడ్డి, తదితరులు మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి బిఆర్ఎస్ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి,కార్పొరేటర్లు ఉయ్యాల నవీన్‌గౌడ్, అక్కి మాధవి ఈశ్వర్‌గౌడ్, సిద్దాల లావణ్య బీరప్ప, కో-ఆప్షన్ సభ్యుడు పల్లె జంగయ్యగౌడ్‌లతో తీగల సాయినాథ్‌రెడ్డి, అక్కి ఈశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకరిగిరి వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం

కల్యాణోత్సవంలో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి, శివారెడ్డి

ఉప్పల్, జనవరి 24 ప్రభాతవార్త : ఉప్పల్‌లోని శ్రీ కరిగిరి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో రధసప్తమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి వారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచలోహల విగ్రహాలదాత సల్ల రాజిరెడ్డి దంపతులు కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి, దుబ్బ నరసింహారెడ్డి, మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ నాగేశ్వర్‌రావు, సల్ల వీరారెడ్డి, బిక్కుమళ్ల రమేష్‌గుప్త, బిక్కుమళ్ల అంజయ్యగుప్త, మేకల సుధాకర్‌రెడ్డి, ఆకుల మహేందర్, అన్న బాలకృష్ణ, సుక్క కిరణ్, బి.నిరంజన్‌చారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు గజ్జెల సత్యరాజ్‌గౌడ్, కడిగే శేఖర్, జ్ఞానేశ్వర్‌గౌడ్, మస్తాన్, ఏమాండ్ల రాంరెడ్డి, నవీన్‌గౌడ్, మంద శేఖర్, బి.రాంరెడ్డి, సతీష్‌చారి, శ్రీనివాసాచారి, రోశయ్య, సిద్దయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

సిపిఐకి పూర్వ వైభవం తీసుకురావాలి : అజీజ్ పాష

పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి ప్రసంగిస్తున్న సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాష

సరూర్‌నగర్, జనవరి 24 ప్రభాతవార్త: ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పోరాటాలు చేసేది సిపిఐ పార్టీనేనని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యుడు అజీజ్ పాష స్పష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ లెనిన్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాపూర్ మండల సిపిఐ పార్టీ నూతన కార్యాలయం మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జాతీయ సిపిఐ నాయకుడు పల్లా వెంకట్‌రెడ్డి, పల్లా నర్సింహారెడ్డి తదితరులతో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగినసమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. దేశ ఆర్థిక పరిస్థితిని దిగజార్చిన ఘనత బిజెపికే దక్కుతుందని ఆయన ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో కూడా ఆ పార్టీ అధికారంలోకి వస్తే దేశం అధోగతి పాలవు తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో సిపిఐ పార్టీకి మీర్‌పేట్ కంచుకోటగా ఉండేదనీ అయితే కొంత మంది స్వార్థ నాయకులు పార్టీని వీడినా కార్యకర్తలు మాత్రం పార్టీ పక్షానే ఉన్నారని అన్నారు. పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. మండల పార్టీ కార్యదర్శి వెంకటరమణారెడి అధ్యక్షతన జరిగిన ఈ సమా వేశంలో పాలమాకుల జంగయ్య, ఎస్.బాలరాజ్, రవీంద్ర చారి, పర్వతాలు, కమలాకర్‌రెడ్డి, చంద్రయ్య, దత్తు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి : సాయిలక్ష్మి

సమావేశంలో పాల్గొన్న సాయిలక్ష్మి తదితరులు

మల్కాజిగిరి, జనవరి 24 ప్రభాతవార్త : మల్కాజిగిరి మండలం షఫీనగర్‌లో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తల్లుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర కార్యదర్శి కే.సాయిలక్ష్మి హాజరై మాట్లాడుతూ పనుల్లో పిల్లలు ఉంటే వారిని గుర్తించి వెంటనే బడులకు వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని, ఆ బాధ్యత అందరిపై ఉందన్నారు. సామర్థ్యాలను గుర్తించి వారికి నాణ్యమైన విద్య అందించే విధంగా తల్లుల సంఘం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మీనారాయణ, తల్లులసంఘం సబ్యులు లక్ష్మి, మునీశ్వరి, లింగమ్మ, అంజమ్మ ఎంవి ఫౌండేషన్ ఆర్గనైజర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తా : రాంబాబుయాదవ్

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు

వనస్థలిపురం, జనవరి 24 ప్రభాతవార్త : తెలంగాణ మెడికల్, హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధానకార్యదర్శి ఎన్.బిక్షపతి, తెలంగాణ వెల్‌నెస్ సెంటర్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ గంధం శాంతికుమార్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో వనస్థలిపురం ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు రాంబాబుయాదవ్, ఇతర నాయకులు, కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు దుర్గం శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాంబాబుయాదవ్ మాట్లాడుతూ వెల్‌నెస్ సెంటర్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్, తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ ట్రేడ్ యూనియన్‌లోకి విలీనం చేయడం జరిగిందన్నారు. త్వరలో కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యూలర్ చేసే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు.అంతేగాకుండా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలందరికీ వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, శానిటేషన్ కార్మికులకు పెంచిన వేతనాల గురించి ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళతామన్నారు. ఈ సందర్భంగా ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ ట్రేడ్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం.నర్సింగ్, ఉపాధ్యక్షులుగా ఎన్.భాను ప్రకాష్‌గౌడ్, భాగ్యమ్మ విశ్వేశ్వర్, అరవింద్, ఇతర సభ్యులుగా షేక్ అలీ, సంధ్యారాణి, భార్గవి,స్వప్న రెడ్డి, సి.రాజేష్, దిలీప్, కాటం అనిల్‌కుమార్, రాజుయాదవ్, ప్రసన్న, బిసాయికుమార్, మహేష్, పద్మలను ఎన్నుకున్నారు.అనంతరం అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలి

రక్తదానం చేస్తున్న రవీందర్ తదితరులు

మలక్‌పేట, జనవరి 24 ప్రభాతవార్త : రక్తదానం చేయడానికి యువత ముందుకురావాలని లయన్స్ జిల్లాగవర్నర్ లయన్ సి.వెంకటనారాయణరెడ్డి పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నాగోల్ మెట్రో, సికింద్రాబాద్ మెట్రో క్లబ్‌ల ఆధ్వర్యంలో డాట ప్రో సంస్థలో లయన్ జి.రవీందర్ అధ్యక్షతన జరిగిన రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ లయన్స్ క్లబ్‌లద్వారా పలు సమాజ సేవలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు లయన్స్ క్లబ్ సేవలు ఉపయోగించుకోవాలన్నారు. క్యాన్సర్ వ్యాధితోపాటు బాధపడుతున్న చిన్న పిల్లలకోసం రక్తదానం చేయడం ఎంతో గర్వకారణమని డాట ప్రో విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కృష్ణప్రసాద్, కృష్ణారెడ్డి, మనోజ్‌కుమార్, రవి, ఇన్నారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, అశోక్, సామ్యూల్, శిరీష్, డాటా ప్రో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా విగ్రహం ఏర్పాటుకు జ్యోష్ణ విరాళం

సాయిబాబా విగ్రహం ఏర్పాటుకు విరాళం అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ నాగేశ్వర్‌రావు తదితరులు

రామంతాపూర్, జనవరి 24 ప్రభాతవార్త : రామంతాపూర్ రాజేంద్రనగర్‌లో సాయిబాబా దేవాలయంలో ఏర్పాటు చేస్తున్న సాయిబాబా విగ్రహఏర్పాటుకు మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణనాగేశ్వర్‌రావు రూ.లక్ష35వేలు విరాళం అందజేశారు. రాజేంద్రనగర్‌లో నిర్మిస్తున్న సాయిబాబా ఆలయంలో గుడి నిర్మాణం జరుగుతుందని, షిరిడి నుంచి విగ్రహం తెప్పించేందుకు గతంలో హామీ ఇచ్చినట్లు తెలిపారు. విగ్రహం ఏర్పాటుకు రూ.ఒక లక్ష 35 వేల చెక్‌ను అందజేసినట్లు తెలిపారు. నాలుగు అడుగుల ఎత్తులో విగ్రహం ఉంటుందని, భక్తులకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీ సంఘం నేతలు పాల్గొన్నారు.

ఉప్పల్ డివిజన్ యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

ఉప్పల్ యూత్ కాంగ్రెస్ కమిటి నేతలకు నియామక పత్రాలు అందజేస్తున్న అకారపు అరుణ్ తదితరులు

ఉప్పల్, జనవరి 24 ప్రభాతవార్త : ఉప్పల్ డివిజన్ యూత్ కాంగ్రెస్ కమిటి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అకారపు అరుణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉప్పల్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా సత్తు ప్రశాంత్‌రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్‌గా ఈగ చంద్రశేఖర్, ప్రధానకార్యదర్శిగా ఎల్లసాగరం సాయికుమార్, కార్యనిర్వహక కార్యదర్శిగా ఊట్ల చంద్రశేఖర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా మోత్కూరి శ్రీహిత్‌శర్మలను నియమించినట్లు తెలిపారు. ఏబ్లాక్ అధ్యక్షుడు మందముల్ల పరమేశ్వంరెడ్డి, తెలంగాణ రాష్ట్ర యూత్ అధ్యక్షుడు శివసేనారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కంది శ్రవణ్‌రెడ్డి ఆదేశాల మేరకు కొత్త కమిటిని ఎన్నుకున్నామని తెలిపారు. ఉప్పల్‌లో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

పిల్లల్లో కళా నైపుణ్యాలను వెలికి తీయాలి : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

చర్చా కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్‌పేట, జనవరి 24 ప్రభాతవార్త : పిల్లల్లో కళా నైపుణ్యాలను వెలికితీయాలని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకుని డివిజన్‌లోని శాలివాహనగర్, సంజీ వయ్యనగర్ ప్రభుత్వపాఠశాలల్లో, శ్రీపురంకాలనీలోని నిశాంగి గ్లోబల్ పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం వారి పరీక్ష పే చర్చ కార్యక్రమంలో భాగంగా ఎగ్జామ్స్ వారియర్స్ ఆర్ట్ కాంపిటిషన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులలోని ప్రతిభ బహిర్గతమవడానికి ఈ పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్రం బాలికల ఆత్మ రక్షణకోసం ప్రతి పాఠశాలకు రూ. 5 వేలతో కరాటే శిక్షణా తరగతులను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖాధికారి రాధాకృష్ణ, ఎంఇఒ విష్ణు, ఉపాధ్యాయులు చిట్టమ్మ, రాజు, శివశాంతి, నాయకులు కొంగర ప్రవీణ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పేద అడబిడ్డ పెళ్లికి అండగా ఉప్పల ఫౌండేషన్

కానుకలు అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా

ఎల్.బి.నగర్, జనవరి 24 ప్రభాతవార్త: ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన వధువు వివాహానికి ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా మంగళవారం మంగళ సూత్రం, మెట్టెలు, చీరె, గాజులు కానుకగా అందజేశారు. నల్లగొండ జిల్లాకు చెందిన శ్రీజ వివాహానికి ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాగోల్‌లోని ఆయన నివాసంలో ఉప్పల శ్రీనివాస్‌గుప్త చేతుల మీదుగా కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వధువుతండ్రి సైదులు, జె.సతీష్,యాదా నాగేశ్వర్‌రావు, మహేష్ గుప్త, కామారెడ్డి జిల్లా ఐవిఎఫ్ అధ్యక్షుడు బాలు గుప్తా, సేవాదళ్ చైర్మన్ మాతురి శ్రీకాంత్, మొగిళ్లపల్లి భూమేష్, లక్ష్మిపతి పాల్గొన్నారు.

కంటి వెలుగుకు అపూర్వ స్పందన : కార్పొరేటర్ గీత

కంటి వెలుగు కార్యక్రమంలో కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ గీత, డిసి అరుణకుమారి తదితరులు

ఉప్పల్, జనవరి 24 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని చిలుకానగర్ డివిజన్ బ్యాంక్ కాలనీలో కంటి వెలుగు కేంద్రాన్ని మంగళవారం స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, డిసి అరుణకుమారి, ఎఎంసి శైలజ, ప్రాజెక్ట్ అధికారి రమాదేవి తదితరులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణలో అంధత్వాన్ని రూపుమాపేందుకు కంటి వెలుగు పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సిఎం కెసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు పేదలకు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కార్యదర్శి కె.జగన్, రామానుజం, శ్యామ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : లచ్చిరెడ్డి

కార్పొరేటర్‌ను సన్మానిస్తున్న కాలనీ ప్రతినిధులు

వనస్థలిపురం, జనవరి 24 ప్రభాతవార్త : వెంకటేశ్వర కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వెంకటేశ్వర కాలనీ నూతన కార్యవర్గం కార్పొరేటర్‌ను కలిసి కాలనీ అభివృద్ధికి సహకరించాలని కార్పొరేటర్‌ను కోరారు. అందుకు స్పందించిన లచ్చిరెడ్డి కాలనీ సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కృష్ణ, కమిటీ సభ్యులు చారి, జంగయ్యగౌడ్, వెంకటేష్,పురుషోత్తం, రామాచారి, యాదయ్యగౌడ్, చందు, బిక్షమయ్యగౌడ్, నర్సింహ్మ ముదిరాజ్, రాజు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించాలి : కార్పొరేటర్ పన్నాల

జలమండలి అధికారులతో సమావేశమైన కార్పొరేటర్ పన్నాల

నాచారం, జనవరి 24 ప్రభాతవార్త: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఆయా కాలనీలల్లో డ్రైనేజీ సిల్ట్ సమస్యపై ఫిర్యాదు అందిన వెంటనే జలమండలి అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మల్లాపూర్ వార్డు కార్యాలయంలో జలమండలి అధికారులతో కార్పొరేటర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.తమ దృష్టికి డ్రైనేజీ సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు అందుతున్నాయని వాటిని ఎప్పటికప్పుడే పరిష్కరించాలని సూచించారు. అవసరమైన చోట మంచి నీటి పైపు లైన్, డ్రైనేజీ లైన్లకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : హయ్యత్ హస్సేన్